అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 211 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 28 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# కవితకు బెయిల్ బండి సెటైర్ కేటీఆర్ సీరియస్



**అక్షరవిజేత తెలంగాణ :** బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత.. సుప్రీంకోర్టులో బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో చిక్కుకుని మార్చి 15న అరెస్టు అయిన.. కవిత అనేక పర్యాయాలు బెయిల్ కోసం ప్రయత్నించినా.. విఫలమయ్యారు. కాగా, కారణాలు ఏమైతేనేం.. తాజాగా.. సుప్రీంకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేసింది. అయితే.. ఈ వ్యవహారం .. రాజకీయంగా దుమారం రేపింది.. "కవితకు బెయిల్ లభించినందుకు కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ న్యాయవాదులకు అభినందనలు" అని బీజేపీ నేత బండి సంజయ్ ట్వీట్ చేశారు.

ఇది కాస్తా రాజకీయ విమర్శగా మారి.. క్షణాల్లోనే వైరల్ అయింది. ఇటీవల కూడా బండి సంజయ్.. త్వర లోనే కాంగ్రెస్ పార్టీ కవితకు బెయిల్ ఇప్పిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే తాజాగా బండి చేసిన వ్యాఖ్య.. దుమారానికి దారి తీసింది. అయితే.. దీనిపై మాజీ మంత్రి క విత సోదరుడు కేటీఆర్ వెంటనే రియాక్ట్ అయ్యారు. "బండి ప్రస్తుతం కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు" అంటూ.. గుర్తు చేశారు. ఆ స్థానంలో ఉన్న నాయకుడికి ఇలా చిల్లర మాటలు తగవని చురకలంటించారు.

అంతేకాదు.. బండి చేసిన వ్యాఖ్యలు సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరిస్తున్నట్టుగా కూడా ఉన్నాయని చెప్పా రు. కాబట్టి.. బండి వ్యాఖ్యలను సుమోటోగా సుప్రీంకోర్టు ధిక్కరణగా భావించి.. నోటీసులు ఇవ్వాలని కేటీ ఆర్ విజ్ఞప్తి చేశారు. కాగా.. ఆది నుంచి కూడా కవిత కేసు, బెయిల్.. రాజకీయ వస్తువుగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బీజేపీతో బీఆర్ ఎస్ విలీనం అవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాదు.. కాంగ్రెస్‌లోనే బీఆర్ ఎస్ కలిసి పోతుందని కవితకు బెయిల్ ఇప్పిస్తున్నారని.. బీజేపీ నాయకులు పరస్పరం విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే.

## రామప్ప దేవాలయానికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా పర్యటన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రామప్ప దేవాలయానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం శాసనసభ సభ్యుడు తెల్లం వెంకటరావు , భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు , గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి రామప్ప దేవాలయానికి చేరుకున్నారు. రామప్ప ఆలయ ప్రాంగణం లో పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర గవర్నర్ దేవాలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ రుద్రేశ్వరుడినీ దర్శించుకుని గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు గవర్నర్ ను పట్టు వస్త్రాల తో సత్కరించి , ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏటూరు నాగారం పిఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను జైలుకు పంపి జగమొండిని చేశారు.. వడ్డీతో సహా చెల్లిస్తాం



**అక్షరవిజేత న్యూఢిల్లీ :** నేను కేసీఆర్ బిడ్డను.. తప్పు చేసే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. నన్ను అనవసరంగా జైలుకు పంపి నన్ను జగమొండిని చేశారు అని ఆమె అన్నారు. తీహార్ జైలు నుంచి విడుదలైన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. పిడికిలి బిగించి జై తెలంగాణ నినాదాలు చేశారు ఆమె. భర్త అనిల్, అన్నయ్య కేటీఆర్, కుమారుడిని గుండెలకు హత్తుకుని కవిత భావోద్వేగానికి లోనయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నేను రాజకీయాల్లో ఉన్నాను. ఎన్నోఎత్తుపల్లాలు చేశాను. తన పిల్లలను వదిలి ఐదున్నర నెలలు జైల్లో ఉండడం అనేది చాలా ఇబ్బందికరమైన విషయం. ఇలాంటి ఇబ్బందులకు గురిచేసిన వారికి తప్పకుండా వడ్డీతో సహా చెల్లిస్తాం. సమయం వస్తది.. తప్పకుండా చెల్లిస్తాం. అదే విధంగా ఇలాంటి కష్టసమయంలో మాకు, మా కుటుంబానికి తోడుగా ఉన్నవారికి హృదయపూర్వకంగా పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. అందరికీ కూడా ధన్యవాదాలు. నేను తెలంగాణ బిడ్డను.. కేసీఆర్ బిడ్డను. నేను తప్పు చేసే ప్రసక్తే లేదు. నేను మొండిదాన్ని.. మంచిదాన్ని. నన్ను అనవసరంగా జైలుకు పంపి నన్ను జగమొండిని చేశారు. ప్రజాక్షేత్రంలో ఇంకా గట్టిగా పని చేస్తాం. కమిట్‌మెంట్‌తో పని చేస్తాం. అందరితో కూడా నిలబడి ఉంటాం. మేం ఎవరికీ భయపడం.. న్యాయపరంగా పోరాడుతూనే ఉంటాం. నన్ను అనవసరంగా జైలుకు పంపారు అని కవిత పేర్కొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం

-ఉప్పల చారిటబుల్ ట్రస్టు &కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు.

-హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు,యువకులు.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ఉప్పల చారిటబుల్ ట్రస్టు&కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైంది..వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి.ఉప్పల వెంకటేష్ గుప్తా సహకారంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 216 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం గ్రామ ప్రజలు,యువకులు,విద్యార్థులు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ మెగా వైద్య శిబిరంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య మాజీ ఎంపీటీసీ పెంటమ్మ తనయుడు మాడుగుల రామస్వామి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దుడ్డు మల్లయ్య, భగవాన్ రెడ్డి,రామచంద్ర రెడ్డి, రామ్ రెడ్డి, తూర్పు శ్రీను,స్కూల్ చైర్మన్ మల్లయ్య,బాల్ జంగయ్య,అశోక్ గౌడ్,కిరణ్,అఖిల్, సత్యనారి, గ్రామ పెద్దలు,పత్రికా మిత్రులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా రక్షణ పర్యావరణ రక్షణ ధ్యేయంగా

# ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సింగరేణి స్నేక్ సొసైటీ.



**అక్షర విజేత మందమర్రి.** మంగళవారం రోజున స్థానిక కేకే టు ఓసి లో 8 అడుగుల కొండచిలువ వచ్చినట్లు అక్కడి ప్రజలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు విషయం చెప్పగా వారు సింగరేణి స్నేక్స్ సొసైటీ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయడంతో వారు పాముని సురక్షితంగా పట్టుకోవడం జరిగింది. మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ మందమర్రి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, సంతోష్ ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజేశ్వరి, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారక్షణ పర్యావరణ రక్షణ ధ్యేయంగా మంచిర్యాల్ ఫారెస్ట్ రేంజ్ సింగరేణి స్నేక్ సొసైటీ, పనిచేస్తున్నాయి అని అన్నారు. వర్షాకాల ప్రభావంగా పాములు ఇళ్లలోకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు గాని సింగరేణి స్నేక్ సొసైటీకి గాని టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి విషయం తెలియజేయాలని అన్నారు. సొసైటీ వారు వచ్చి పాములని సురక్షితంగా తిరిగి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వదిలేయడం జరుగుతుంది అని అన్నారు. కాబట్టి ప్రజలు పాములను చంపకుండా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కానీ సింగరేణి సొసైటీ వారికి టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. సింగరేణి స్నేక్స్ సొసైటీ అధ్యక్షుడు అంగోత్ రవికుమార్ పట్టణ ప్రజలకు సింగరేణి స్నేక్ సొసైటీ ఎల్లవేళలా అండగా ఉంటుంది సింగరేణి స్నేక్ సొసైటీ హెల్ప్ లైన్ నెంబర్ 88 97017110 గల నెంబర్ కు ఫోన్ చేసిన 20 నిమిషాల లోపు అక్కడ ఉన్న పాములు సురక్షితంగా పట్టుకొని తిరిగి అడవిలో వదిలేస్తారు. మందమర్రిలో శ్రీనివాస్. మహేందర్. బీ జోన్ ఏరియా కు సంబంధించి నరేష్, మంచిర్యాల్ ఏరియా కు సంబంధించి రాజు, బెల్లంపల్లి ఏరియాకు సంబంధించి దినేష్, అనేవారు సొసైటీ నుండి పనిచేస్తున్నారు ప్రజలు గమనించగలరు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలి

### -నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### -ఎంపీపీ కేవీకే దుర్గారావు






**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కెవికె దుర్గారావు అధ్యక్షతన మండలంలోని గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శిలకు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ. మండలంలోని అన్ని పంచాయతీలు పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీజనల్ వ్యాధుల ఎక్కువగా ఉన్నాయని. అన్నారు. ఆయా పంచాయతీలు గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ఏమైనా అభ్యంతరాలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సానిటేషన్ పనులు నిర్వహణకు. దానికి సంబంధించిన బిల్లు లు విషయంలో జాప్యం లేకుండా సంబంధిత ఆర్డబ్ల్యూ శాఖ పూర్తి చేయాలని ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో పి. ప్రభాకర్ రావు, తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూస్.ఏ ఈ . ఆర్ కుమారి, మండలంలోని 15 గ్రామ పంచాయతీల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పదిమందికి చేసే మేలు ఎప్పటికీ మనల్ని కాపాడుతునే ఉంటుంది: ప్రత్తిపాటి వెంకటకుమారి

### -పుట్టినరోజు సందర్భంగా వేణుగోపాలుడి ఆలయంలో వెంకటకుమారి పూజలు



**అక్షర విజేత చిలకలూరిపేట** అవసరంలో ఉన్న పదిమంది చేసే సాయం, మేలు ఎప్పటికీ మనల్ని చల్లగా కాపాడుతునే ఉంటుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి. గిట్టనివారు, వ్యతిరేక ప్రభుత్వాలు ఉన్నప్పుడు తమ కుటుంబాన్ని ఎన్నివిధాలుగా ఇబ్బంది పెట్టాలని చూసినా ప్రజలకు చేసిన మంచి, తాము బావుండాలనే వారి దీవెనలే కాపాడుతూ వస్తున్నాయన్నారు. మంగళవారం తన జన్మదినం సందర్భంగా యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్‌పేటలోని చారిత్రక వెన్నముద్దల వేణుగోపాలుడి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు కోసం ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. నవనీత బాలకృష్ణునికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం చెంఘీజ్‌ఖాన్‌పేటలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్‌ను వెంకటకుమారి కట్ చేశారు. చిలకలూరిపేట ఆర్యవైశ్య కల్యాణ మండపంలోని శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వెంకటకుమారికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన ఆమె ప్రత్తిపాటి కుటుంబానికి చిలకలూరిపేట నియోజవర్గానికి అన్న అను బంధానికి తన భర్త సుదీర్ఘ రాజకీయ ప్రస్థానమే ఒక నిదర్శనం అన్నారు. పిలిస్తే పలుకుతూ అండగా ఉండబట్టే దాదాపు మూడు దశాబ్దాలుగా తమ కుటుంబాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారన్నారు.

# టీచర్ ఆకాల మృతికి పూర్వపు విద్యార్థులు సంతాపం

### -రెండు నిమిషాలు మౌనం పాటించిన విద్యార్థులు





**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామంలో పాఠశాలలో పనిచేస్తున్న హిందీ టీచర్ బడుగు రాజారత్నం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. టీచర్ అకాల మృతి కి గౌరీపట్నం గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థులు ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలో మంగళవారం. మౌనం పాటించి తమ సంతాపాన్నితెలియచేశారు. కార్యక్రమంలో సమత సైనిక దళ్ నాయకులు. కుండా వినాయక విజయ్, తెలుగు యువత నాయకులు ముప్పనా సుధీర్, సందీప్, పూర్వపు విద్యార్థులు. దుగ్గిరాజు, నారాయణ,స్టాలిన్,కిరణ్ కుమార్, ఆకాష్ సిద్దు, జగదీశ్, రాము చింటూ, బన్నీ, తేజ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం రాష్ట్రీయ బాల పురస్కార అవార్డు లకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు పి ఎం రాష్ట్రీయ బాల పురస్కార -2025 సం " అవార్డు ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి తెలిపారు. 5ు18 సం" లోపు బాల బాలికలు అర్హులని తెలిపారు. సోషల్ సర్వీస్, క్రీడలు, ధైర్య సాహసాలు, పర్యావరణం, కళలు, సైన్స్ & టెక్నాలజీ వంటి రంగాల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని చెప్పారు. దరఖాస్తు లను **Online** లో జాతీయ అవార్డు పోర్టల్ **awards.gov.in** లో ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబధిత ప్రతిని జిల్లా సంక్షేమ అధికారిని కార్యాలయంలో సమర్పించాలన్నారు.

# ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న బెజ్జంకి పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో రోడ్డుపై గుంతపడి ప్రమాదాలకు కారణం అవుతుందన్న ముందస్తుగా ఆలోచించిన బెజ్జంకి పోలీసులు వెంటనే స్పందించి రోడ్డు ప్రమాద నివారణ చర్యలను భాగంగా ఆ గుంతను పూడ్చి వేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్రావు, పిసి శ్రీనివాస్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అధ్యక్షతన నేడు సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,కమిషనర్ ప్రేరణ మరియు కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయం అన్ని విభాగాల ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇట్టి కౌన్సిల్ సాధారణ సమావేశంలో 31 ఏజెండా అంశాలను పొందుపరచగ వాటిని పాలక మండలి ఆమోదం తెలపడం జరిగింది. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రేరణ కి పాలకమండలి అభినందనలు తెలిపారు. ఇట్టి సమావేశంలో కౌన్సిల్ సభ్యులు పలు సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మరియు ఈ నెలలో వినాయక చవితి ఉన్నందున సిద్దిపేట పట్టణ పరిధిలో గణేష్ మండపాలకు గత రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు ఈసారి కూడా సిద్దిపేట మున్సిపల్ పరిధిలో అన్ని గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలని ఉదర జయ వెంకట్ రెడ్డి తెలపగా సమావేశానికి హాజరైన విద్యుత్ అధికారులకు ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని పాలకవర్గ తెలపడం జరిగింది.

# ఎమ్మెల్సీ కవితకు బెయిలు మంజూరు

**-సంబరాలు చేసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** అక్రమంగా పెట్టిన కేసులో బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సర్వోన్నత న్యాయస్థానం బెయిలు మంజూరు చేయడంతో మంగళవారం వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసానికి చేరుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆయనకి స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కూడా అందరికి స్వీట్లు తినిపించి సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కవిత పై అక్రమంగా పెట్టిన కేసులో సర్వోన్నత న్యాయస్థానం బేయిల్ మంజూరు చేసిందని అన్నారు. ఇప్పటికైనా నిజమే గెలిచిందని ఎమ్మెల్సీ కవిత కడిగిన ముత్యం లాగా బయటకు వచ్చారని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, సీనియర్ నాయకులు పడిగళ్ళ అశోక్, అనిల్, మంగలి రమేష్, ఎస్ మోహన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోగలరు

**ట్రైనీ కలెక్టర్ ఉమా హారతిని కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** రైతు బజార్ వెనకాల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు నడుస్తున్న కారణంగా కూరగాయలు అమ్ముకునే రైతులకు రైతు బజార్ లోపల స్థలం లేకపోవడంతో రోడ్డు మీదకు వచ్చి కూరగాయలు అమ్ముకుంటున్నారు. దీనివల్ల కూరగాయలు అమ్మే వారికి, కొనుగోలు చేసే వారికి, అటుగా వెళ్లే వాహనదారులకు అనేక ఇబ్బందులు అవుతున్నాయని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పీకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని ఆదేశించగా మంగళవారం ట్రైని కలెక్టర్ ఉమా హారతి స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి వికారాబాద్ పట్టణంలోని రైతు బజార్ ను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, చైర్ పర్సన్ పాత కూరగాయల మార్కెట్ ను కూడా సందర్శించారు. కూరగాయల మార్కెట్ మొత్తం బురద మయంగా మారిందని, ఈ సమస్యను కూడా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ ట్రైనీ కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ శ్రీదేవి సదానంద్ రెడ్డి, నాయకులు సదానంద్ రెడ్డి, శానిటేషన్ ఇన్చార్జ్ ఎస్ఐ ఏసు, ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ పట్ల తిరుగులేని నిబద్ధత ఆమె సొంతం

-ప్రత్తిపాటి విజయంలో కీలకభూమిక..

-ఆమెంటే ప్రజలకు భరోసా

-జనం మెచ్చిన నేత ప్రత్తిపాటి వెంకటకుమారికి జన్మదిన శుభాకాంక్షలు









**అక్షర విజేత చిలకలూరిపేట** చిలకలూరిపేట : రెండున్నర దశాబ్దాలుగా చిలకలూరిపేట నియోజక వర్గంలో ప్రత్తిపాటి పుల్లారావు పార్టీలకు అతీతంగా సేవే పరమావధిగా ప్రజలకు సేవలందిస్తు అజాత శత్రువుగా కీర్తి ప్రతిష్టలు ఇనుముడింప చేసుకొని

నియోజకవర్గ ప్రజల హృదయాలలో చెరగని అభిమానాన్ని సుస్థిరం చేసుకున్న పత్తిపాటి పుల్లారావు బాటలోనే ఆయన సతీమణి వెంకట కుమారి కూడా మహిళ అంటే కుటుంబంలో ఒక తల్లి, ఒక చెల్లి, ఒక కూతురు మాత్రమే కాదు... సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, సాంకేతిక రంగాలలో తనదైన ముద్ర వేసుకుంటూ దూసుకెళుతున్న ఒక చాంపియన్. అవును ప్రతి మహిళ తన సామర్థ్యాలను గుర్తించి ఆకాశమే హద్దుగా ఎదిగితే అసాధ్యాలను సుసాధ్యం చేయగలదు. ఇదే విషయాన్ని నిరూపిస్తున్నారు రాష్ట్ర మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకటకుమారి. చెరగని చిరునవ్వు.. చెదరని ఆత్మవిశ్వాసం... ఆత్మీయ పలకరింపు. ఆమె సొంతం. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ఆమె సుపరిచితురాలు. ఈ రోజు ఆమె జన్మదినం జరుపుకుంటున్నారు. నియోజకవర్గం నలుమూలల అభిమానులు సంబరాలు చేసుకుంటూ.. ప్రత్తిపాటి వెంకటకుమారిని ప్రతి ఇంట్లో తమ అడపడుచుగా గుర్తించి గౌరవిస్తున్నారు.

### ఆమెంటే ప్రజలకు భరోసా..

చిలకలూరిపేట ప్రజలకు ప్రత్తిపాటి వెంకట కుమారి అంటే ఓ భరోసా.. ఎటువంటి సమస్య అయినా పరిష్కారం అవుతుందని విశ్వాసం. టీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావు రాష్ట్ర వ్యాప్త పర్యటనల్లో బిజీబిజీగా గడిపే సమయంలో ప్రత్తిపాటి వెంకటకుమారే నియోజకవర్గ ప్రజలకు అపన్న హస్తం అందిస్తుంటారు. తానున్నాంటూ భరోసా కల్పిస్తుంటారు. ఇది ప్రత్తిపాటి పుల్లారావు అధికారంలో ఉన్నప్పుడే కాదు... అధికారంలో లేని సమయంలోనూ ఆమె నివాసం వచ్చి పోయే వారితో నిత్య కళ్యాణంగా కొనసాగుతునే ఉంటుంది. తమ ఇంట్లో మనిషిగా, ఇంటి పడుచుగా బాధలు అలకించే తల్లిగా కార్యకర్తలు, ప్రజలు సమస్యలు చెప్పుకుంటారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలు ఎవరో అమెకు తెలుసు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేశారో , ఎవరు నష్టపోయారో... ఎవరు లబ్ది పొందారో ప్రత్తిపాటి వెంకటకుమారికి తెలుసు. అందుకే నిజాయితీగా పార్టీ కోసం పనిచేశారో వారికి ఆమె సమక్షంలో గుర్తింపు లభిస్తుంది.

### ప్రత్తిపాటి విజయంలో కీలకభూమిక ...

ప్రతి ఎన్నికల్లోనూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గెలుపులో ఆయన సహధర్మచారినిగా వెంకటకుమారి కీలకభూమిక పోషిస్తుంటారు. ముఖ్యంగా మహిళల్లో చొచ్చుకుపోగల నేర్పు.. వారి సమస్యలపై అవగాహన, వాటిని పరిష్కరించటానికి చొరవ చూపడంతో ఆమె ఎక్కడికి వెళ్లినా వేలాది మంది ఆమె అడుగులో అడుగులు వేస్తూ అనుసరిస్తారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి వెంకటకుమారి నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెను సైతం సందర్శిస్తారు. వారిలో ఒకరై మమేకమౌతారు. వారి సమస్యలు విని, పరిష్కారాలు అన్వేషిస్తారు. తమకు మద్దతు పలకమని అడగటమే కాదు.. ఎందుకు పలకాలో వివరిస్తారు. అందుకే ఆమె ఎన్నికల ప్రచారానికి వస్తుంటే పార్టీలకు అతీంగా వెంకటకుమారిని అనుసరిస్తారు.

### జనం మెచ్చిన నేతకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తున్న ప్రజా సేవకులు ప్రత్తిపాటి వెంకటకుమారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి నేటి తరానికి ఆమె స్ఫూర్తి దాయకం. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో, ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూన్నారు...

# సంక్షేమ హాస్టలను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించాలి




**అక్షర విజేత సిద్దిపేట** యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ మంగళవారం రోజు భారత్ ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు

సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ప్రారంభమయ్యాయి రాష్ట కమిటీ సమావేశం కార్యక్రమంలో ప్రారంభ సభ, సభను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి తిరుపతి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో సమస్యలకు నిలయాలుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాము నిర్లక్ష్యం వల్ల అనేక సంక్షేమ హాస్టల్లో అరకొరకు వసతులతో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారని తెలిపారు హాస్టల్లో సరైన వసతులు లేక అనేక చోట్లలో ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు అనారోగ్యాలయ్యి తీవ్ర ఇబ్బందులు పడిన ఘటనలు కూడా గతంలో జరిగాయని అలాగే కొన్ని హాస్టలో పాములు కుటీ విద్యార్థులు చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు సంక్షేమ హాస్టల్లో సందర్శించి వాటిలో నిద్రించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు అనేక సంక్షేమ హాస్టల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సొంత భవనాలు కేటాయించకుండా కాలం వెళ్లదీయడం సిగ్గుచేటు అన్నారు వర్షాకాలంలో దోమలు సీజనల్ వ్యాధులు వస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు దోమతెరలను ఆరోగ్య కిట్లను అందించకపోవడం ఏమిటంటే ప్రశ్నించారు.

ప్రజా ప్రభుత్వాము అని చెబుతున్న ఈ ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లపై కపట ప్రేమ చూపడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ కృషి చేయాలని తక్షణమే జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారులు నిద్రించాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఏ జిల్లా కలెక్టర్ కూడా హాస్టల్లో నిద్రించకపోవడం బాధాకరమన్నారు తక్షణమే కలెక్టర్లు స్పందించి హాస్టల్ను సందర్శించి వాటి సమస్యల పరిష్కారాన్ని పూనుకోవాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో సంక్షేమ హాస్టల్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి సీఎం,అధ్యక్షులు గుడికందుల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు వెంకటేశ్వర్లు, సందీప్, నాగేష్ ,తిరుపతి, సహాయ కార్యదర్శిలు రంగస్వామి, సూరి ,తిరుపతి, గణేష్ ,వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు శేఖర్, రవి, అల్తాఫ్, రాకేష్, రాజేష్, సొభన్, రేణుక, మౌనిక, హసీనా లతోపాటు వివిధ జిల్లాల రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## క్రీడారంగంలో విద్యార్థులు నైపుణ్యతను సాధించాలి, టిడిపి సీనియర్ నాయకుడు దుగ్గిరాల



కాపుల పురం మండలం, అక్షర విజేత, విద్యతో పాటు క్రీడల్లో మంచి ప్రవీణ్యతను పెంపొందించుకోవాలని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దుగ్గిరాల రాంబాబు సూచించారు. మంగళవారం మండలంలో వాదాలకుంట జిల్లా పరిషత్ హై స్కూల్, టిడిపి సీనియర్ నాయకులు దుగ్గిరాల రాంబాబు, ఆర్థిక సౌజన్యంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రి 10 సేపక్ చక్ర, బాల్స్, మరియు నాలుగు వాలీబాల్ నెట్ , సుమారు 20,000 రూపాయల విలువగల క్రీడా సామాగ్రి ప్రధాన ఉపాధ్యాయులకు పి విజయ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు దుగ్గిరాల రాంబాబు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శరీరక మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో ఆసక్తి చూపుతూ మంచి ఆరోగ్యం అంతగా జీవించాలని సూచించారు. క్రీడలో మంచి నైపుణ్యత సాధిస్తే ఉద్యోగ అవకాశాలకు వస్తాయి అని అన్నారు గ్రామంలో ఉన్న ప్రముఖ నాయకులు విద్యాభివృద్ధికి సహాయం సహకారాలు అందిస్తూ జిల్లా పరిషత్ హై స్కూల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దాతలు ముందుకి రావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు సిబ్బందికి విద్యార్థులకు దుగ్గిరాల రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు

## భైంసాలో తాజా మాజీ సర్పంచుల ఆందోళన

-ఆర్డీఓ కోమల్ రెడ్డికి విమర్శ పత్రం

-తాజా మాజీ సర్పంచులు.

-అభివృద్ధిలో గ్రామాలు ఆర్థిక ఇబ్బందులో మాజీ సర్పంచ్లు.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి భైంసా పట్టణ కేంద్రంలో ముధోల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు మంగళవారం ఆందోళన చేపట్టారు. గత ప్రభుత్వం హయాంలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చేసిన పెండింగ్ బిల్లులను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ నుంచి ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ కోమల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమ బిల్లులు చెల్లించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. మరియు సర్పంచులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో బిల్లులు పేరుకుపోయాయి. పెండింగ్ బిల్లుల కారణంగా.. మాజీ సర్పంచ్?లు ఆందోళన చెందుతున్నారు. సరిగా బిల్లులు రాకపోవడంతో.. అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే ముధోల్ తాలూకాలోని అన్ని మండలాల మాజీ సర్పంచ్?లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా.. సర్పంచ్?ల పదవీకాలం ముగిసి ఏడు నెలలు గడుస్తోంది. దీంతో పెండింగ్ బిల్లులు మంజూరుకాక చాలా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా గ్రామ పంచాయితీలో బిల్లులు పేరుకు పోయాయి. పెండింగ్ బిల్లుల కారణంగా.. మాజీ సర్పంచ్?లు ఆందోళన చేస్తున్నారు. సరిగా బిల్లులు రాకపోవడంతో.. అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే మాజీ సర్పంచ్?లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా.. సర్పంచ్?ల పదవీకాలం ముగిసి ఏడు నెలలు గడుస్తోంది. దీంతో పెండింగ్ బిల్లులు మంజూరుకాక చాలా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీ బిల్లులు పెండింగ్?లో ఉన్నాయి. స్థానికంగా నిధులు లేనప్పటికీ.. గతంలో సర్పంచ్?లు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వాటికి సంబంధించిన నిధులు సక్రమంగా సమయానికి రావడం లేదు. దీంతో కనీసం సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించే పరిస్థితి లేదు. ఒకవేళ నిధులు విడుదలైనప్పటికీ.. విద్యుత్ బిల్లుల కోసం వినియోగిస్తున్నారు. గతంలో అప్పుల బాధ భరించలేక.. సర్పంచ్?లు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అంతేకాదు.. పదవి నుంచి తప్పుకున్న వారు కూడా ఉన్నారు. పదవీకాలం జనవరి 31తో ముగిసింది. కానీ ఇప్పటికీ వారు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మంజూరుకాలేదు. తాము అప్పులు తెచ్చి అభివృద్ధి చేశామని.. తెచ్చినఅప్పులకు వడ్డీలు తీర్చలేక పోతున్నామని వాపోయారు. నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. వివిధ అభివృద్ధి పనుల కోసం వెచ్చించామని తమ గోడు వెల్లగక్కుతున్నారు. కానీ నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చుట్టు తిరిగినా లాభం లేకుండాపోయిందని కొందరు చెబుతున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా నిధులు మాత్రం మంజూరు చేయడం లేదు. ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముందుగా నిధులు ఇవ్వనప్పటికీ తమ సొంత డబ్బులతో చాలా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయకపో వడంతో అప్పుల పాలవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఏడు నెలల క్రితం ఏర్పాటైన కొత్త ప్రభుత్వం వెంటనే స్పందించి.. తాము పెట్టుబడి పెట్టిన నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుంది. అయినా నిధులు మంజూరు కావడం లేదని తాజా మాజీ సర్పంచులు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే తమ పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు.

# అశోక్ నగర్ లో మెగా వైద్య శిబిరం

### - జిల్లా కలెక్టర్ జిల్లా మ్యాజిస్ట్రేట్ డాక్టర్. సత్య శారద

అక్షర విజేత నర్సంపేట/ ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపురం వారి ఆధ్వర్యంలో ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది, ఈ శిబిరాన్ని స్థానిక నర్సంపేట జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ. ప్రకాష్ ప్రారంభించడం జరిగింది నర్సంపేట పట్టణంలో నూతనంగా ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుచేసిన తర్వాత ప్రజలకు అందుబాటులో వైద్యం అందించాలానే సదుద్దేశంతో కళాశాల ప్రత్యేక వైద్యునిపునుల సహాయంతో ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఈరోజు మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.




ఈ సందర్భంగా డాక్టర్. ఐ.ప్రకాష్ జిల్లా ఉపవైద్య, ఆరోగ్యశాఖ అధికారి నర్సంపేట మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకొని తగిన సలహాలు వైద్యం తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. అలాగే వర్షాకాలంలో వచ్చే వ్యాధులను వాంతులు విరేచనాలు, జ్వరాలు తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరడం జరిగింది, అనంతరం డాక్టర్.పూనమ్ కుమారి ఝా, ప్రొఫెసర్, హెచ్ ఒ డి, ఎస్ పి ఎం ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట క్యాంపు ఇంచార్జి మాట్లాడుతూ గ్రామం లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు వినియోగించుకోవాలని కోరడమైనది. డాక్టర్.ఎల్. మురళి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదని ప్రజలను కోరడమైనది. తదనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. ఎం. అరున్ కుమార్ మాట్లాడుతూప్రజలు వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాల్సిందిగా బయట తయారు చేసిన పదార్థాలను తీసుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రజలను కోరడం జరిగింది. అలాగే ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు విజయవంతం చేయాల్సిందిగా ప్రజలను కోరడం జరిగింది ఈరోజు వైద్య ఆరోగ్య శిబిరంలో 212 మంది ప్రజలకు ఆరోగ్య సలహాలు, సూచనలు ప్రాథమిక చికిత్సలు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట లోని ప్రత్యేక స్త్రీలవైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు,ఎముకల వైద్య నిపుణులు, జనరల్ ఫిజిషియన్, శస్త్రవైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు - డాక్టర్ బి. బాలాజీ,ఎన్. పరశురామ్,డాక్టర్. బి. గిరిధర్,డాక్టర్. రాజునాయక్, డాక్టర్.కె. శ్రవణ్ కుమార్ , డాక్టర్. ఎల్. అర్జున్ రెడ్డి , డాక్టర్.బి.పార్వతి , డాక్టర్.సి హెచ్ జ్యోతి , డాక్టర్. డి . వాసవి, డాక్టర్. మట్ట భరత్ రెడ్డి, డాక్టర్. వెంకట్ యాదవ్ , వి. రాజయ్య,బి. మహేందర్ రెడ్డి,తండ విజయ్ కుమార్, జయరాజు, లీలా, మార్త మొదలైన వారు పాల్గొన్నారు.మెడికల్ క్యాంపులో మొత్తం 212 మందిని పరీక్ష చేయగా జనరల్ ఓపి 74 మంది ఆర్తో 61 మంది నేత్రాలకు సంబంధించి 14 మంది గైనిక్ సంబంధించి 18 మంది పీడియాట్రిక్ ఆరుగురు పిల్లలు ఈ ఎన్ టీ 5 గురు మంది జనరల్ సర్జరీ ఎనిమిది మంది డెర్మటాలజీ 29 మందికి స్పెషలిస్టులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఖానాపూర్ ప్రథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్.రాకేష్, డాక్టర్ సతీష్, డాక్టరు సునీత,ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి,హెల్త్ అసిస్టెంట్స్ రాంప్రసాద్ రెడ్డి, భాస్కర్,భద్రు,ఏఎన్ఎంలు విజయరాణి, రమ్య, రామ, భార్గవి, విజయ ఆశ కార్యకర్తలు ,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కులజన గణన చేయాలని రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బీసీ కుల గణన చేయాలని హైదరాబాదులోని 10 తారీకు09 నెల2024 రోజున మంగళవారం మధ్యాహ్నం ఒకటి గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కరపత్రాన్ని రిలీజ్ చేయడం జరిగింది.



క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ధర్మసనం తీర్పును స్వాగతిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీ డీ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ కుల జన గణన చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని.

మేమేంటో మాకు అంత వాటా అనే నినాదంతో ఈ సదస్సు నిర్వహించబోతున్నామని దీనికి ముఖ్యఅతిథిగా బత్తుల వెంకన్న, జస్టిస్ ఈశ్వరయ్య సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, బీసీ కమిషన్ జాతీయ చైర్మన్. ప్రధాన వక్తలు ప్రొఫెసర్ కాసిం ఉస్మానియా యూనివర్సిటీ. వై కే హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఆంధ్ర ప్రదేశ్. బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే పర్వతాలు. బిసీపీ రాష్ట్ర నాయకులు రాంబాబు. బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్. బి ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు చిట్యాల మధు. బి ఎల్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు.

ఈ రాష్ట్ర సదస్సులో పాల్గొనేందుకు గత శతాబ్దంలో బీసీల కుల గణనా చేయాలని బలమైన డిమాండ్ వస్తుంది ప్రతిపక్ష పార్టీల సైతం బీసీల జనగణ డిమాండ్ ను బలపరుస్తున్నాయి ఈ నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీల స్థితిగతులు నిగ్గు తేలాలంటే కులాల వారి విద్య ఉద్యోగ సామాజిక ఆర్థిక సర్వే తప్పనిసరి కానీ 2021 సంవత్సరంలో జరగాల్సిన జనగణ కార్యక్రమాన్ని కరోనా పేరుతో మోడీ ప్రభుత్వం వాయిదా వేసింది నేటనేటికీ దాటవేస్తూనే ఉంది.

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు దేశవ్యాప్త జన గణన చేయాలని ఆ జన గణ మనలో కులగనన తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాల్సింది ఎందుకంటే జనాభా లెక్కలు తీసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు సంబంధించి రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించకుండా మినహాయించడం చూస్తే సుప్రీంకోర్టు తీర్పు పలు అనుమానాలకు తావితీస్తుంది ఇప్పటికైనా జనాభా లెక్కలను వెంటనే తీయాలని ఆ జనాభా సర్వేను ఆధారంగా చేసుకొని ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు శాతాన్ని నిర్ధారించి వాస్తవిక జనాభా పై ఆధారపడి శాస్త్రీయమైన న్యాయమైన పద్ధతిలో వర్గీకరణ చేయాలని పలు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ నిర్వహించబోతా ఉన్నామని ఈ రాష్ట్ర సదస్సుకు ఎస్సీ, ఎస్టీ బీసీలు అందరూ సహకరించి ఈ సభను పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా కన్వీనర్ మండల శేఖర్. బి డి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, వీడియోస్ ఆఫ్ నాయకులు రాకేష్, సిహెచ్ భాస్కర్. బెజ్జంకి అనిల్, రిషిక్ రెడ్డి, యశ్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

అక్షర విజేత /ఎల్బీ. నగర్ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు,బిజెపి శ్రేణుల సమక్షంలో ఘనంగా జరిగాయి.హయత్ నగర్ ప్రజానాయకులు, హయత్ నగర్ డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్వయంగా తానే దగ్గరవుంది సమస్యలను పరిష్కరించె నాయకులు కళ్లెం నవ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు, వారి అభిమానులు, కాలనీ వాసులు భాణాసంచా కాల్చి, సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు, జీవన్ అన్న మిత్ర బృందం సభ్యులు, జీవన్ అన్న గారి అభిమానులు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉక్కుపాదం మోపె హైడ్రా చట్టం అభినందనీయం

### -పలువురు పట్టణ నేతలకు సన్మానం

### - కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** చెరువులు కుంటలు బఫార్ జోన్ లతో పాటు శిఖం ఎఫ్ టి ఎల్ కాల్వలు రోడ్లు దేవాలయ పురావస్తు వక్ భూములు వాగు ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల కబ్జాదారులపై ఉక్కుపాదం మోపె హైడ్రా చట్టం అభినందనీయమని దాన్ని కోరుట్లలో కూడా అమలు చేయాలని తీర్మానించినట్లు కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్ లు తెలిపారు.
మంగళవారం కోరుట్ల లోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో జరిగిన ఫోరమ్ సమావేశంలో పట్టణానికి చెందిన పలు అంశాలపై చర్చించారు, భూ కబ్జాలపై అధికారులకు పిర్యాదులు చేయాలని స్థానిక ఎం పి, ఎమ్మెల్యే, అధికార పార్టీ ఇంచార్జ్ లను కలిసి హైడ్రా చట్టం కోరుట్లలో అమలు జరిగేల చూడలని కోరనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టణానికి చెందిన పలువురు నేతలు వివిధ సంఘాల్లో రాష్ట్ర జిల్లా స్థాయిలో ఎదిగినందుకు గాను డాక్టరేట్, జాతీయ సేవ రత్న అవార్డు పొందిన పేట భాస్కర్, జగిత్యాల మున్నురుకాపు సంఘం జిల్లా నూతన అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎలిశేట్టి గంగారెడ్డి, బండారు శంకర్ లను ఫోరమ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో ఫోరమ్ నాయకులు రాసకొండ పెద్ద దేవయ్య, రాడం అశోక్, షాహేద్ మహ్మద్ షేక్, సుతారి రాములు, రాస భూమయ్య, ఆలీ నవాబ్, రామిల్ల రాంబాబు, తిరుపతి నాయక్, ఇట్యాల రాజేందర్, నాగేశ్వరరెడ్డి, గణేష్, బుచ్చిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట అర్బన్ మండలంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పర్యటించారు.





**అక్షర విజేత సిద్దిపేట** మిట్టపల్లి గ్రామంలో గల అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల-2 ను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లా సంక్షేమ అధికారి శారద అంగన్వాడి సెంటర్లో కొత్త గా వేయించిన పెయింటింగ్ లలో కాలనిర్ణయ పట్టిక, ఫుడ్ మెను, పిల్లల సమగ్రాభివృద్ధి ఉపయోగపడే పలు చిత్రాలతో కూడిన పెయింటింగ్ లను కలెక్టర్ కి చూపించగా చాల అందంగా బాగున్నాయని అభినందించారు. ఈ సెంటర్లో 15 మంది పిల్లలను బాగ చూసుకోవాలని దానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అంగన్వాడి టీచర్ కు తెలిపారు.

సామ్ మామ్ పిల్లల వివరాలను అడిగారు. పిల్లలకు గవర్నమెంట్ అందించే అన్ని ఆహారాలను తప్పనిసరిగా తినే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్, ఆయాకు తెలిపారు.అదే గ్రామానికి చెందిన ఆశ వర్కర్లతో మాట్లాడారు గ్రామంలో డెంగ్యూ మలేరియా కేసులు ఏమైనా ఉన్నాయా అని అడగక ఇప్పటివరకు ఏమీ లేవని ఆశ వర్కర్లు కలెక్టర్ కు తెలిపారు. ఇంటింటికి పివర్ సర్వే నిర్వహించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఫీవర్ వచ్చిన వారికి ఎలా తగ్గించుకోవాలో సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. బీపీ, షుగర్లు ఉన్న వారిని రెగ్యులర్ గా కలుస్తూ ఉండి వారి ఆహార అలవాట్లను పరిశీలించి మరియు రోజు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపాలని సూచించారు.

మందపల్లి జీపి అవాస గ్రామం అయున పిట్టలవాడలొ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.పిట్టల వాడలో ఇంతకుముందు 40 మంది విద్యార్థులతో అద్దే భవనంలో ప్రాథమిక పాఠశాల నడపగా అద్దే భవన యజమాని రావడంతో పాఠశాలకు ఎలాంటి భవనం లేకుండా పోయిందని పిల్లలు కొంతమంది వేరే పాఠశాలకు వెళ్తున్నారని, కొంతమంది బడి మానేశారని, ఇదే ప్రాంతంలో పాఠశాల కోసం ఇదివరకే కొంత ఖాళీ స్థలాన్ని కేటాయించారని జిల్లా విద్యాధికారి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ తప్పనిసరిగా ఆ ఖాళీ స్థలంలో తాత్కాలిక పద్ధతిలో రెండు రూములు, మరుగుదొడ్లతో పాఠశాల భవానన్ని నిర్మించాలని దానికి కావాల్సిన అన్ని పర్మిషన్లు, నిధులు కల్పిస్తానని ఇక్కడ నివసిస్తున్న ఏ ఒక్క విద్యార్థికి అన్యాయం జరగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ పాఠశాలను యుద్ధప్రాతిపదికన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. కెసిఆర్ నగర్ లో ప్రైమరీ స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
ప్రస్తుతం డబుల్ బెడ్రూంలలో పాఠశాలను నడిపిస్తున్నారు. విద్యార్థులతో మాట్లాడారు.పదో తరగతి ఫిజిక్స్ సబ్జెక్టు సంబంధించి ప్రశ్నలు అడుగుతూ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పై స్థాయికి వెళ్లేందుకు పదవ తరగతి అనేది గట్టి పునాదని మనకు సబ్జెక్టు మీద పూర్తి అవగాహన ఉంటేనే పరీక్షలలో రాయగలుగుతామని, ముఖ్యంగా లాంగ్వేజ్ కి సంబంధించి ఇంగ్లీష్, హిందీ, తెలుగు సబ్జెక్టులలో చదవడం కంటే రెగ్యులర్ గా మాట్లాడుతుంటే వాటి గురించి ఎక్కువగా తెలుసుకోగలుగుతామని,మాట్లాడగలుగుతామని అన్నారు. ఇటీవల నిర్వహించిన పరిక్షలో మంచి మార్కులు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ప్రతి ఓక్కరు వారిని ఇన్స్పిరేషన్ గా తీసుకుని 10/10 జిపి ఎక్కవ మంది సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.

కెసిఆర్ నగర్ లో ప్రైమరీ స్కూల్ కోసం కేటాయించిన 1ఎకరం ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. స్కూల్ నిర్మాణం కోసం ప్రపోజల్ పంపాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, అర్బన్ తహసిల్దార్ సలీం, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ధర్మన్న కుంట చెరువులో వేసిన మట్టిని తొలగించాలి

### - ఇరిగేషన్ అధికారులకు వినతి. సిపిఐ నారాయణపేట జిల్లా నాయకులు పి .వెంకటేష్.



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ చెరువు అయినా ధర్మన్న కుంట చెరువులో కొందరు ఆక్రమించుకునేందుకు మొరం వేసారని అట్టి మొరంను వెంటనే ఇరిగేషన్ అధికారులు తొలగించే చర్యలు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నారాయణపేట జిల్లా నాయకులు పి వెంకటేష్ మాట్లాడుతూ మరకలు ధర్మన్న కుంట చెరువును ఆక్రమించుకొని లోగోట్టుగా కొందరు నాయకులు అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. ధర్మన్న కుంట చెరువులో మరో వెయ్యడం వల్ల వర్షాకాలంలో పశువులకు నీళ్లు తాగడానికి ఇబ్బందుల గురవుతున్నారన్నారు. ధర్మన్న కుంట చెరువును కొందరు ఆక్రమించుకొని లోగుట్టుగా అమ్ముకునేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ధర్మన్న కుంట చెరువులో వేసిన మొరంను వెంటనే ఇరిగేషన్ అధికారులు తొలగించే చర్యలు చేపట్టాలన్నారు లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం పలుమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇరిగేషన్ అధికారులకు అందజేశారు.

# ఎల్లారెడ్డి ఏమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం మంగళవారం ఈరోజు ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు స్థానిక ఏమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు సీఎంర్ఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల 303 మంది లబ్దిదారులకు సుమారు 2 కోట్ల పైగా రూపాయల సీఎంర్ఫ్ చెక్కులు అర్హులైన వారికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ చేతుల ద్వారా అందచేయడం జరిగింది చెక్కులు అందరూ ఏం జరిగింది.

# సిద్దిపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



**అక్షర విజేత సిద్దిపేట** మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ముందుగా ఎమర్జెన్సీ వార్డులో గల డిపార్ట్మెంట్ ఆఫ్ సైకియాట్రిక్- డిఆడిక్షన్ సెంటర్ ను పరిశీలించారు. ఇందులో మత్తు పదార్థాలకు మరియు మద్యపానం కి బానిసైన వారికి కౌన్సిలింగ్ మరియు ఇతరత్రా పద్దతుల ద్వారా ట్రీట్మెంట్ అందిస్తున్నట్లు హెడ్ ఆప్ ద డిపార్ట్మెంట్ డాక్టర్ శాంతి కలెక్టర్ కు తెలిపారు. వీటికి బానిసైనా వారికి తప్పనిసరిగా నయమయ్యే వరకు ట్రీట్మెంట్ అందించాలి. ఇక్కడ ఒకటి నుండి రెండు వారాలు ట్రీట్మెంట్ పూర్తయిన తర్వాత కూడా పేషెంట్ ను తరచు మానిటరింగ్ చేస్తూ ఉండాలి. డి అడిక్షన్ సెంటర్కు వస్తే తప్పనిసరిగా మన జీవితాల్లో మద్యపానం మానేలా మార్పు వస్తుందని అందరికీ తెలిసే విధంగా విధులు నిర్వహించాలని డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో గల డెంగ్యూ, మలేరియా కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా వార్డులకు వెళ్ళి పేషంట్లతో మాట్లాడారు. ఎవరు అధైర్య పడవద్దని అన్ని రకాల వసతులు ఇక్కడ ఉన్నాయని జ్వరం వచ్చిన, డెంగ్యూ, మలేరియా, డయేరియా లాంటి వ్యాధులు ప్రభలిన అన్నిటికీ ట్రీట్మెంట్ ఇచ్చేందుకు డాక్టర్ల బృందం సన్నద్ధంగా ఉందని పేషంట్లకు భరోసా ఇచ్చారు. ఈ నెలలో ఇప్పటివరకు డెంగ్యూ 19 కేసులు, మలేరియా డయేరియా కేసులు ఒకటి చొప్పున వచ్చాయని తెలిపారు. జ్వరం వచ్చిన ప్రతి వారికి కూడా డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు రావు ఎవరూ అధైర్య పడవద్దు. జిల్లాలో ఫీవర్ సర్వేలో వచ్చిన ప్రతి పేషెంట్ ను ఆసుపత్రి కి రాగానే ముందుగా వారి బ్లడ్ శాంపిల్స్ తీసుకొని అన్ని రకాల టెస్టులు చేసి అడ్మిట్ చేసుకోవాలని డాక్టర్లకు సూచించారు. అలా చేయడం వలన పాజిటివ్ మరియు నెగిటివ్ అనేది వెంటనే తెలిసిపోతుంది తద్వారా పేషెంట్ కు ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలో డాక్టర్కు కూడా తొందరగా అర్థమవుతుంది. డెంగ్యూ, మలేరియా విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వ్యాధులకు తోపాటు ఇతరత్రా వాటర్ బాండ్ డిసీజెస్ కూడా ఎలాంటి సదుపాయాలకు కావాలన్నా ఇస్తామని తప్పనిసరిగా మంచి ట్రీట్మెంట్ అందించి రోగులకు నయమయ్యే విధంగా చూడాలని డాక్టర్లను ఆదేశించారు.
కలెక్టర్ వెంట హాస్పిటల్స్ సూపరెండెంట్ కిషోర్ కుమార్, అయా డిపార్ట్మెంట్ డాక్టర్లు, నర్సులు తదితరులు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 13 మంది రూ.19.500/-వేల రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 13, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా. పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 13 మందికి రూ. 19,500/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కురిమిళ్ల రమేష్ చారి

**-నియామక పత్రాన్ని అందజేసిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**




అక్షర విజేత నర్సంపేట/ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణానికి చెందిన కురిమిళ్ల రమేష్ చారి ని జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా కురిమిళ్ల రమేష్ చారి మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ ఎస్ఎం నవీద్.



అక్షర విజేత కృష్ణ కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రధాన రహదారిపై ఎస్సై ఎస్ఎం నవీద్ ఆధ్వర్యంలో కృష్ణ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది అని ఈ సందర్భంగా ఎస్ఐ నవీద్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ఉపయోగించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిమ్స్ ఉండరాదు అని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపొద్దు అని రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపరాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



అక్షర విజేత కొండపాక కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నలుగురికి సీఎంఆర్ చెక్కులు మంజూరయ్యాయి. వాటిని ఆయన అందజేశారు. కార్యక్రమంలోపిఎసిఎస్ డైరెక్టర్ మిద్దె శంబయ్య, మాజీ ఉపసర్పంచ్ మిద్దె శివకుమార్, మైనార్టీ నాయకులు ఎండి.హాపిజ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



అక్షర విజేత)మరికల్/ ధన్వాడ జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు దినేష్ వర్మ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను నారాయణపేట జిల్లా కలెక్టర్ గౌరవనీయులు శ్రీమతి సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య, నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గోపాల్, నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు గణేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, జిల్లా నాయకులు గజలప్ప,సందకృష్ణ , జిందప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్




అక్షర విజేత సిద్దిపేట రాజీవ్ రహదారి పొన్నాల పై ఓవర్ కుడి వైపు ఉన్న దాబాల యజమానులు మరియు వర్కర్స్ రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ దాబా యజమానులు మరియు వర్కర్లు వచ్చి పోయే వాహనాలను రాంగ్ రూట్లో రాకుండా చూసుకోవాలని వారికి సరైన రూటు చూపించే బాధ్యత దాబా యజమానులపై ఉందని సూచించారు. రాంగ్ రూట్లో రావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు పోగొట్టుకునే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ రూట్లో రాకుండా వాహనాలను అదుపు చేయాలని సూచించారు. దాబాలో పనిచేసే వర్కర్స్ కూడా కొంతమంది రాంగ్ రూట్లో వస్తున్నారని రాంగ్ రూట్లో వచ్చే వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

చిన్నదైనా పెద్దదైనా రోడ్డు ప్రమాదం చాలా మంది జీవితాలను విచ్ఛిన్నం చేస్తుంది. వాహనదారులు డాబా యజమానులు వర్కర్లు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో మానవతప్పిదం ఓవర్ స్పీడ్ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు.

## బుద్దారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు..



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: భూపాలపల్లి నియోజక వర్గం గణపురం మండలం బుద్దారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా గ్రామంలోని పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.5 లక్షలతో నూతనంగా నిర్మించిన రజక కమ్యూనిటీ భవనమును ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రూ.14.1 లక్షలతో నూతనంగా నిర్మించనున్న యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, రూ.25 లక్షలతో నూతన నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చివరగా, రూ.970 లక్షలతో బుద్దారం గ్రామం నుండి రామన్నగూడెం తండా వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణం మరియు రూ.297 లక్షలతో రోడ్డు వద్ద కల్వర్టుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాపాలనలో అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందుకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ మారథాన్

**- 42 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 5గంటల 37 నిమిషాలలో పూర్తి**

**- లెక్చరర్ వయస్సు 41 పరుగేత్తింది 42 కిలోమీటర్లు.**

అక్షర విజేత,మహాదేవపూర్ : హైదరాబాద్ లోని మారేడుపల్లి శ్రీ రాఘవ లక్ష్మీదేవి జూనియర్ కాలేజీ లెక్చరర్ మోతె సమ్మయ్య ఇటీవల హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ 13వ ఎడిషన్ లో పాల్గొని ఐదు గంటల 37 నిమిషాలలో 42 కిలోమీటర్ల మారథాన్ పరుగు పూర్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన మోతె సమ్మయ్య 25-8-2024 ఆదివారంరోజున జరిగిన మారథాన్ పోటీలో ఫుల్ మారతాన్ 42 కిలోమీటర్ల దూరాన్ని కేవలం ఐదు గంటల ముప్పై ఏడు నిమిషాలలో (5:37) పూర్తి చేశారు. గత ఏడాది ఇదే 42 కిలోమీటర్ల దూరాన్ని 6గంటల 37 నిముషాల సమయంలో పూర్తి చేయగా ఈసారి ఒక గంట ముందుగానే లక్ష్యాన్ని పూర్తిచేసి ఔరా అనిపించాడు. ఈ మారథాను పరుగు విజయాన్ని తన తల్లిదండ్రులైన మోతె బుచ్చయ్య-దుర్గమ్మ లకు అంకితం ఇస్తున్నట్లు తెలియజేశాడు. మారథాన్లో విజయం సాధించిన సమ్మయ్యను రాఘవ లక్ష్మీదేవి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామానుజాచారి, తోటి అధ్యాపకులు, వారి స్నేహితులు కుటుంబసభ్యులంతా అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.



# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దళిత బంధు సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కు వినతి పత్రం అందజేత
- దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ ఎర్నంపల్లి శ్రీనివాస్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దళిత బంధు సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన దళిత బంధు రెండో విడతగా కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేసి దళిత బంధు అకౌంట్, బెనిఫిషర్ ఐడి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. తదనంతరం ఎలక్షన్ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాల్సి ఉండగా ఇట్టి విషయాన్ని ఎటువంటి ఊసు ఎత్తకుండా దళితులకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తా ఉన్నదీ కాబట్టి ఇది సరైన పద్ధతి కాదని స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన కూడా దళితులకు ఎటువంటి ఆర్థిక స్వేచ్ఛ ఇప్పటికి రాలేదని, ఇట్టి విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వం అటువంటి ఆలోచన చేయకుండా ఎంపికైన దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. దళితులను దగా చేస్తారా? దళిత బంధు పై రాజకీయ రంగులు పూయకండి, దళితుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి, కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి, దళిత బంధు నిధులు విడుదల చేసి వారి జీవితాలు వెలుగు నింపాలనీ అన్నారు. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి కూడా వెనకడుగు వేసేది లేదని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దత్తు, డబ్బు శ్రీనివాస్, శేఖర్, జట్టిగాల్ల వెంకటయ్య, దౌల్తాబాద్ హనుమంతు, చిట్యాల శ్రీనివాస్, సుదర్శన్, శ్రీనివాస్, శివకుమార్, నరేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో దొంగతనం చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ.




**అక్షర విజేత సిద్దిపేట** 7.5 తులాల బంగారు పుస్తెలు, ముక్కుపుడకలు, ఇతర వస్తువులు. మొత్తం 7 లక్షల విలువైన వస్తువులు రికవరీ చేయడం జరిగింది. చిన్నకోడూర్ మండల కేంద్రంలో రామునిపట్ల గ్రామ శివారులో చిన్నాకోడూర్ ఎస్సై జి బాలకృష్ణ తన సిబ్బంది తో వాహనాల తానికి చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ ఎక్సెల్ మీద ఇబ్రహీంనగర్ నుండి సిద్దిపేట వైపు వస్తుండగా పోలీసు వాళ్ళని చూసి వాళ్లు పారిపోవడానికి ప్రయంతించగా పోలీసు పట్టుకొని విచారించగా అట్టి వ్యక్తులు నెల కిందట గుర్రలగొంది గ్రామం లోని గంగమ్మ దేవాలయం లో దొంగతనం చేసినం అని, సిద్దిపేట జిల్లా లోని కోహెడ, సిద్దిపేట 2 టౌన్, సిద్దిపేట 3 టౌన్, రాజుగోపాలుపేట, మద్దూరు, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్, చేర్యాల పోలీసు స్టేషన్ పరిదిలో దొంగతనాలు చేసినం అని చెప్పగా వారిని, అట్టి బండిని స్వాధీనం చేసుకొని చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ పోలీసు స్టేషన్ కి తీసుక వచ్చినారు.

నిందితుల వివరాలు బోదాసు యాదగిరి తండ్రి రాములు, వయస్సు 35 సంవత్సరములు గ్రామం బస్వాపూర్, మండలం కోహెడ...వల్లేపు శేఖర్ తండ్రి బొందయ్య, వయస్సు 19 సంవత్సరాలు, గ్రామం మండలం దూల్మిట్ట, ప్రస్తుత నివాసం ఇందిరమ్మ కాలనీ సిద్దిపేట. ప్రస్థుతం అరెస్ట్ చేయబడిన నేరస్తులు కొమిరె శ్రీనివాస్ తండ్రి వెంకటయ్య, వయస్సు 30 సంవత్సరములు గ్రామం బస్వాపూర్, మండలం కోహెడ. పరారీలోఉన్న నేరస్తుడు సిద్దిపేట ఏసిపి మధు కేసుల వివరాలు తెలియపరుస్తూ. ఈ మధ్యకాలంలో జిల్లాలో గ్రామ దేవతల దేవాలయాలలో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయి ఎలాగైనా దొంగతనాలను ఛేదించాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య, మరియు వారి సిబ్బందితో ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

కేసుల పరిశోధన లో భాగంగా టెక్నాలజీ మరియు సీసీ కెమెరాల ద్వారా ఆధారాలు స్వీకరించి మంగళవారం రోజు ఉదయం రాముని పట్ల శివారులో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య సంబంధిత అధికారులతో అధికారులు మరియు సిబ్బంది కలసి వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా పై నిందితులిద్దరూ స్ప్లెండర్ మోటార్ సైకిల్ నెంబర్ ఏపీ10 క్యూ-0209 గలదానిపై కరీంనగర్ వెళ్ళుచుండగా పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకొని విచారించగా వారి పేర్లు వివరాలు తెలిపి గ్రామాల్లో ఊరు బయట ఉన్న గ్రామ దేవాలయాలలో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు.

పై నిందితులు గ్రామ దేవతల దేవాలయాల్లో దొంగతనాలు చేసిన వివరాలు. చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్రాల గుంది గంగమ్మ దేవాలయంలో, జక్కాపూర్ పెద్దమ్మ దేవాలయంలో దొంగతనం చేసినారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు గుళ్ళల్లో దొంగతనం చేసినారు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు దొంగతనాలు దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు దొంగతనాలు. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం

హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం. మొత్తం 20 గ్రామ దేవత గుల్లల్లో దొంగతనం చేసినారు. పై దిందితుల వద్ద నుండి రికవరీ చేసిన వస్తువుల వివరాలు. వెండి కిరీటం, వెండి శ్రీచక్రం, పుస్తెలు మట్టలు 5.5 తులాలు, వెండి 20 తులాల వెండి పట్టు కిరీటం మరియు శ్రీ చక్రం. సిద్దిపేట లయోలా ఫంక్షన్ హాల్ వద్ద దొంగతనం చేసిన హెూండా మోటార్ సైకిల్ నెంబర్ ఎ పి 10 క్యూ0209 మరియు గుళ్ళల్లో దొంగతనానికి ఉపయోగించిన టీవీఎస్ ఎక్సెల్ నెంబర్ ఏపీ23 ఏ ఈ-2799 బండ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

చిన్నకోడూర్ ఎస్ఐ పై నిందితులిద్దరిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరుగుతుంది.

పై నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాలపేట ఎస్ఐ అసిఫ్, మరియు సిసిఎస్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని, అభినందించిన ఎసిపి మధు త్వరలో సిపి కి రివార్డ్ ప్రపోజల్ పంపిస్తామని తెలిపారు.

# బాలగోపాలుడు అవతారం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

**అక్షర విజేత పిట్లం.** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో రుద్రాన్ష్ కు కృష్ణాష్టమి పురస్కరించుకొని మంగళవారం నాడు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా కృష్ణాష్టమి వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు.. పలువురు చిన్నారులు చిన్ని కృష్ణుడు వేషధారణతో అందర్నీ ఆకట్టుకున్న చిన్ని గోపాలుడు వారి కుటుంబ సభ్యులు మహేష్ వెంకటేశం నరేష్ వజ్రమని కలిసి అంగరంగ వైభవం.. శ్రీకృష్ణ తులాభారం కార్యక్రమం నిర్వహించారు.



# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన శ్రీ రామలింగేశ్వర స్వామి(రామప్ప)వారి దర్శనానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. పూల బొకే ఇచ్చి, శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకున్నారు.

## శాంభవి మోడల్ స్కూల్లో
# కృష్ణాష్టమి వేడుకల సంబరాలు



**అక్షర విజేత కొండపాక** హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి. అలాంటి కృష్ణాష్టమి వేడుకలను కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని శాంభవి మోడల్ స్కూల్ పాఠశాలల్లో ప్రిన్సిపల్ మిద్దె రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో సందడి చేశారు. చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందూ మతంలో కృష్ణ జన్మాష్టమికి చాలా ప్రాముఖ్యత ఉంది. విద్యార్థులలో సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. శ్రీకృష్ణ, గోపిక వేషధారణలతో, అల్లరి చేష్టలతో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం దుద్దెడలో గల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల (కళాశాల) లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ తెలిపాడు. ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో నాలుగు సీట్లు ఖాళీగా ఉన్నాయని మూడు ఎస్సీలకు ఒకటి ఓసి జనరల్ విద్యార్థులకు ఖాళీగా ఉన్నాయన్నారు. 28న బుధవారం స్పాట్ అడ్మిషన్ ఉంటుందని తెలిపాడు. 2024 సంవత్సరంలో పదో తరగతి పరీక్ష హాజరై ఉత్తీర్ణత పొంది ఉండవలెనని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో రెండు లక్షల వరకు, గ్రామీణ ప్రాంతంలో లక్షన్నర వరకు ఉండవలెనన్నారు. అర్హత గలవారు బుధవారం ఉదయం 9 గంటలకు పాఠశాలలో స్పాట్ అడ్మిషన్ సెంటర్ నందు హాజరు కావాలన్నారు.

# అంబటిపల్లి అమరేశ్వర ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



**అక్షర విజేత, మహాదేవపూర్:** మహాదేపూర్ మండలం అంబటి పల్లి గ్రామంలోని అమరేశ్వర ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను అమరేశ్వర అయ్యప్ప ఆలయ ట్రస్ట్ వారు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో సోమవారం రోజున స్వామివారిని ప్రతిష్టాపన చేసి ఒకరోజు మొత్తం అనగా 24 గంటలు ఏకం భజన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం రోజున అమరేశ్వర ఆలయంలోని శివలింగానికి అన్నాభిషేకం చేశారు. అనంతరం స్వామి వారిని ఊరేగింపుగా తీసుకు వెళ్తూ మహిళలందరూ మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలుకుతూ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు మరియు యువకులు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉట్లను కొడుతూ ఆనందోత్సాహాల మధ్య శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను గ్రామ ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట పోలీసుల దాడి



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణసాగర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట త్రీ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేయగా 11 మంది కలిసి పేకాడుతుండగా నలుగురు పారిపోయినారు 7 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17,720/- వేల రూపాయలు, 6 మొబైల్ ఫోన్లు, 10మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.పేకాట ఆడిన వారి వివరాలు. పోతుగంటి హనుమంత్ రెడ్డి,.అకెలా హరీష్,.దండు ప్రవీణ్,.పీరేలి రమేష్,.ఇట్లా మహేష్,.కొలిమి మల్లేశం,. చిల్లా యాదగిరి అందరి నివాసం గ్రామం ఎన్సాన్ పల్లి.పారిపోయిన వారి వివరాలు..మచ్చ నారాయణరెడ్డి..పూస రమేష్..పబ్బతి చంద్రారెడ్డి.. తడకపల్లి స్వామి. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 871266 7447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఫీజుల దోపిడీ పై ప్రశ్నించిన పి డి ఎస్ యు విద్యార్థి నాయకుల పై అక్రమ కేసులు మోపడం సిగ్గుచేటు

## -రేపు రాష్ట్ర వ్యాప్తంగా శ్రీచైతన్య విద్యాసంస్థల ఎదుట ఆందోళనలకు పిలుపునిస్తున్నాం

## -పిడి ఎస్ యుతెలంగాణ రాష్ట్ర కమిటీ.




**అక్షర విజేత సిద్దిపేట** శ్రీచైతన్య విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీ పై ప్రశ్నించిన పి డి ఎస్ యు విద్యార్థి నాయకుల పై శ్రీచైతన్య యాజమాన్యం అక్రమ కేసులు పెట్టించడం సిగ్గుచేటు తెలంగాణ రాష్ట్రంలో శ్రీచైతన్య యాజమాన్యానికి, వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది,నిబంధనల్ని ఉల్లంఘించి ఎంతైనా,ఏమైనా చేయగలుగుతామనే స్థితిలోకి వెళ్ళారు. వారి ర్యాంకుల కోసం ఎంతోమంది విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేసి ఎంతోమంది విద్యార్థుల చావులకు ప్రత్యక్షంగా కారణం అయ్యారు.విద్యార్థులు చనిపోయాక వారి ప్రాణాలకు వెలకట్టడం వీరికి సాధరమైపోయింది.

శ్రీచైతన్య విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీ పై,అవినీతి పై ఈడి, సిబిఐ దర్యాప్తు సంస్థలతో విచారణ చేపట్టాలనీ మరియు 2015-2016 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చాము.దీనిలో భాగంగా కరీంనగర్ లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా లక్షల్లో ఫీజులు తీసుకుంటూ నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాల ఎదుట ఆందోళన చేసిన పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ తో పాటు 8మంది విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.

కరీంనగర్ ఎసిపి నరేందర్ విద్యార్థి నాయకులను లంజకొడుకులారా అంటూ ఇష్టమొచ్చిన పద్ధతిలో అసభ్యంగా మాట్లాడాడు, టూ టౌన్ సిఐ గన్ మెన్ పరశరాము విద్యార్థి నాయకులను కొట్టాడు. .ఈ చర్యను పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీగా తీవ్రంగా ఖండిస్తున్నాం. న్యాయమైన డిమాండ్ కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకుల పై పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడం,శ్రీ చైతన్య యాజమాన్యానికి గులంగిరి చేస్తూ 8 సెక్షన్ల కింద 9 మంది విద్యార్థి నాయకుల పై అక్రమంగా కేసులు పెట్టారు.

అదే విధంగా మంచిర్యాలలో విద్యార్థి నాయకుల పై బయటి వ్యక్తులను మద్యం తాగించి భౌతిక దాడికి దిగారు .ఇది హేయమైన చర్య.దీన్ని ఖండిస్తున్నాం.అక్రమ కేసులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని పోలీసులకు స్పష్టం చేస్తున్నాం.తక్షణమే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ చైతన్య విద్యా సంస్థలల్లో జరుగుతున్న అవినీతి,ఫీజుల దోపిడీ పై ఉక్కుపాదం మోపాలని,ఈడి , సిబిఐ దర్యాప్తు సంస్థలతో విచారణ చేపట్టేలా అదేశించాలని డిమాండ్ చేస్తున్నాం.

2015,2026విద్యా సంవత్సరానికి శ్రీ చైతన్య విద్యా సంస్థలలో అడ్మిషన్లను నిలిపి వేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరుతున్నాము.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాము.విప్లవ అభినందనలతో రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ తదితరులు.

# వణికిస్తున్న వైరల్ ఫీవర్లు

## పట్టు. హరిప్రసాద్



**అక్షరవిజేత, తెలంగాణ :** రాష్ట్రంలో విష జ్వరాలు విస్తృతమవుతున్నా యి. ఆసుపత్రులు రోగులతో రద్దీగా ఉంటున్నాయి. డెంగ్యూ, వైరల్, మలేరియా, జ్వరాలతో పబ్లిక్ బాధపడుతున్నారు. ఏజెన్సీ ఏరియాలలో అయితే పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. కొత్తగూడెంలో 18 నెలల చిన్నారి మలేరియాతో చనిపోయింది. కొమరం భీమ్, అసిఫాబాద్ జిల్లాలో సంక్షేమ బాలికల వసతి గృహంలో టెన్త్ క్లాస్ అమ్మాయి ప్రాణాలు విడిచింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో నెలల బాలుడు డెంగ్యూ తో చనిపోయాడు. ఇలా ఎన్నో ఘటనలు, విషాదాలు... జ్వరాలతో ప్రాణాలు పోతున్న వారిని పక్కన పెడితే.. దవాఖానాల చుట్టూ తిరుగుతున్న వారు ఎందరో... హైదరాబాద్ సిటీ సహా అన్ని జిల్లాల్లో వైరల్ జ్వరాలు డెంగి, మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్ కేసులు భారీగా వస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో మరణాలు నమోదు అవుతున్నాయి. జనవరి నుంచి ఆగస్టు వరకు సుమారు 3000 డెంగీ కేసులు నమోదయి అంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తోంది. అయితే డెంగీ, మలేరియా మరణాలు వైద్య ఆరోగ్యశాఖ లెక్కల్లో సరిగా చూపడం లేదని వాదనలు వస్తున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే కేసులు లెక్కల్లోకి రావడం లేదు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లోని కేసులు కలిపితే ఇంకా రెట్టింపు అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు 36 మంది విద్యార్థులు మరణించినట్లు తెలుస్తోంది. వర్షాలకు వరద నీరు అలాగే ఉండిపోయి, దోమల బెడద పెరిగి జ్వరాలు వస్తున్నాయి. సీజనల్ వ్యాధులతో సర్కార్ దావా ఖానాలు నిండిపోతున్నాయి. ఇంకొంతమంది ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. స్తోమత లేని వారు మాత్రం ఇంటి దగ్గరనే చికిత్స పొందుతూ మరణిస్తున్నారు. రాష్ట్రంలో మలేరియా పీడిత గ్రామాలను ప్రభుత్వం గుర్తించింది. అందులో 1000 గ్రామాలు ఖమ్మంలోనే ఉన్నాయి. కానీ ముందస్తు చర్యలు మాత్రం లేవు. నమోదవుతున్న కేసులు బట్టి ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి పెట్టడంలే విఫలం అయిందని స్పష్టం అవుతోంది. గ్రామాలలో నిధులు లేక పారిశుద్ధ్య పనులు ఎక్కడికక్కడే ఆగిపోయినాయి. దోమల పొగ, స్ప్రేయింగ్ ఎప్పటికప్పుడు చేసేవారు కానీ దాన్ని విస్మరించారు. కొన్ని PHC లో మందులు దొరకడం లేదని పబ్లిక్ మండిపడుతున్నారు. సీజనల్ రోగాల నివారణకు ఆరోగ్యశ్రీ ఆరోగ్య శాఖ ముందస్తు కార్యాచరణ చేపట్టకపోవడం, మందులు అందుబాటులో ఉంచుకోకపోవడం తో వ్యాధులకు ప్రధాన కారణం అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆరోగ్యశాఖ అప్రమత్తమై వేగవంత చర్యలు చేపట్టి సీజనల్ వ్యాధుల భారి నుంచి రాష్ట్ర జనాన్ని కాపాడాలి.

# ఎస్సీ ఎస్టీ యాక్ట్, హత్యయత్నం నేరంలో నిందితునికి జీవిత ఖైదు, 1000 రూపాయల జరిమానా

## - జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యయత్నం, ఎస్సీ ఎస్టీ యాక్ట్ 2015 కేసులోని నేరస్థునికి స్పెషల్ సెషన్స్ జడ్జ్ భవాని, ఎల్బీ నగర్ కోర్ట్, రంగారెడ్డి జీవిత ఖైదు, 1000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ,

పిర్యాదుదారుడు నింగగాళ్ళ అంబరప్ప తండ్రి సాయప్ప, వృత్తి కూలి పని, విశ్వనాథ్ పూర్ గ్రామం అదే గ్రామనికి చెందిన షేక్ మహబూబ్ తండ్రి బాబూమియా ఇద్దరు కలసి మెలసి ఉంటూ కూలీపని , డ్రైవింగ్ చేసుకుంటూ ఉండేవారని, అయితే షేక్ మహబూబ్ భార్యకి పిర్యాదుదారుకుని అక్రమ సంబంధం ఉంది అని అనుమానం పెంచుకొని షేక్ మహబూబ్ వారి కుటుంబ సభ్యులు కక్ష పెంచుకోవడం జరిగింది. తేది జూన్15,2020 న పిర్యాదుదారుని కోడలు వెంకటమ్మ పిర్యాదుదారుని కొడుకు నవీన్(7 సం "రాలు ) లు కల్లు తీసుకోని రావడానికి వెళుతుండగా మార్గమధ్యలో షేక్ మహబూబ్ తమ్ముడు షేక్ హైమద్ పిర్యాది కొడాలి దగ్గర నుండి పిర్యాది కొడుకును గుంజుకొని కులం పేరుతో తిట్టుకుంటూ, తన వెంట తెచ్చుకున్న కత్తితో (నవీన్ )బాలుని శరీరం పైన పొడుస్తూ గాయాలు చేస్తుండగా పిర్యాదు దారుని కోడలు అల్లరి చేయగా చుట్టూ ప్రక్కల వారు వచ్చి కాపాడినారు. అనే పిర్యాదుమేరకు యాలాల పోలీస్ స్టేషన్ నందు ఎస్సీ ఎస్టీ యాక్ట్, హత్యయత్నం నేరం లో కేసు నమోదు చేయడం జరిగింది.

ఇట్టి కేసు ను అప్పటి తాండూర్ సబ్ డివిజన్ డిఎస్పి (ప్రస్తుత అదనపు డీసీపీ, కరీంనగర్ కమీషనరేట్ ) ఏ.లక్ష్మి నారాయణ ఐఓ గా ఉండి కేసును దర్యాప్తు చేసి కోర్ట్ ముందు కేసు వివరాలు ఉంచగా,ప్రస్తుత డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి ఇట్టి కేసుకు సంబంధించిన ట్రయల్స్ లలో ఎక్కడ కూడా జాప్యం కాకుండా చూడటం జరిగిందని అన్నారు. అనంతరం వాదోపవాదనలు విన్న తర్వాత స్పెషల్ సెషన్స్ జడ్జ్ ఎం భవాని మంగళవారం నిందితుడు షేక్ హైమద్ కి జీవిత ఖైదు, 1000 రూపాయల జరిమానా విధించారని ఆయన పేర్కొన్నారు.

ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడేవిధంగా ఐఓ (అదనపు డీసీపీ )ఏ. లక్ష్మి నారాయణ, ప్రస్తుత డీఎస్పీ,బాలకృష్ణ రెడ్డి, ఏ పి పి ప్రతాప్ రెడ్డి, సి డి ఓ శ్రీశైలం, బ్రీఫింగ్ ,లైయసన్ అధికారి ఏ. శ్రీనివాస్ గౌడ్ పని చేయడం జరిగింది. ఇట్టి వారిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుంది



**అక్షర విజేత:చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు మహేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ బి మంజువాణి మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో ఇప్పటివరకు 108 ఎకరాలలో ఆయిల్ ఫాం సాగు చేపట్టారని తెలిపారు. ఇంకా 300 ఎకరాలకు అవకాశం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్పు ఏర్పాటు చేస్తుందన్నారు. సన్న, చిన్నకారు రైతులకు 90శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, పెద్ద రైతులకు 80శాతం రాయితీలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఆయిల్ ఫామ్ తోటలలో అంతర్ పంటల సాగుకు ఎకరాకు రూ. 4500 చొప్పున నాలుగు సంవత్సరాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అలాగే కూరగాయల సాగు చేసే రైతుల కోసం మల్చింగ్ కు 50శాతం సబ్సిడీనీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకువచ్చి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లోహియా ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ భరత్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

# మరిపెడ లో జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక



**అక్షర విజేత మరిపెడ:-** జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో జరిగింది. ఈ ఎన్నిక నిర్వహణ అధికారులుగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ కోశాధికారి సాహితి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురం ప్రధానోపాధ్యాయులు రామచంద్రు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రధానోపాధ్యాయులు అనంతరావు హాజరయ్యారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలను తొలగించడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం విషయంలో వివిధ కార్యక్రమాలు చేపడుతుండడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ప్రజలలో ఉన్నటువంటి మూఢ విశ్వాసాలను తొలగించడం కోసం సభలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ జనవిజ్ఞాన వేదికలో పాల్గొని జ్ఞాన సమపార్జనను పొంది, ప్రజలకు, విద్యార్థులకు ఫలాలను అందజేయాలని జన విజ్ఞాన వేదిక కోరింది. తదుపరి మరిపెడ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరిపెడ మండల అధ్యక్షులుగా బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా అయినాల నవీన్, కోశాధికారిగా లాల్ చంద్,

ఉపాధ్యక్షులుగా అనుముల సుధాకర్, జనార్ధనా చారి, గౌరవ సలహాదారుగా జరుపల కాలు నాయక్, గౌరవ అధ్యక్షులుగా మందాడి రామచంద్రు, అనంత రావు, ఊరుకొండ శ్రీనివాస్, కార్యదర్శులుగా శ్రీనివాస్, స్వప్న, దూకొండ వెంకన్న, విద్యా కన్వీనర్ గా బోడ వీరస్వామి, ఆరోగ్య కన్వీనర్ గా రాజేశ్వరరావు, సైన్స్ కమ్యూనికేటర్ గా ఉదయ్, పర్యావరణ కన్వీనర్ గా మంగు, చెకుముకి కన్వీనర్ గా సుభాన్, ఆడిట్ కన్వీనర్ గా రాయని యాకయ్య, సమతా కన్వీనర్ గా రాజకుమారి, సోషల్ మీడియా కన్వీనర్ గా తిరుమలరావు, సోషల్ జస్టిస్ కన్వీనర్ గా శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అయిన రైతులకు వెంటనే మళ్లీ లోన్ ఇవ్వాలి

## -ఎస్ బి ఐ బ్యాంక్ దగ్గర నిరసన వ్యక్తం చేసిన రైతులు

## -పది రోజులుగా పత్తాలేని ఫీల్డ్ ఆఫీసర్

## -బ్యాంకు ఉద్యోగుల నిర్లక్ష్యంతో బ్యాంకు చుట్టూ తిరుగుతున్న రైతులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంకు పరిధిలోని వివిధ గ్రామాల రైతులు తమ రుణాలను రెన్యువల్ చేసుకుని డబ్బులు తీసుకోవాలని వచ్చిన రైతులకు ఫీల్డ్ ఆఫీసర్ విధుల్లో ఉన్న కంట కనపడకుండా లోపలనే పని చేసుకోవడంపై వారంతా అగ్రహారం వ్యక్తం చేశారు. ఫీల్డ్ ఆఫీసర్ గత 15 రోజుల నుండి బ్యాంక్ లో కనపడకుండా లోపలే పని చేసుకుంటూ తమ రుణాలను రెన్యువల్ చేయడం లేదని బ్యాంక్ మేనేజర్ దృష్టికి తీసుకువస్తే సరైన సమాధానం ఇవ్వలేదని ఫీల్డ్ ఆఫీసర్ లేనప్పుడు మేము ఏం చేయగలమని సమాధానాన్ని రైతులకు ఇస్తున్నారని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మాఫీ రుణాన్ని బ్యాంక్ అధికారులు ఆయా రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాల్సి ఉందని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిన బేఖాతారు చేస్తున్నారని వారు ఆరోపించారు. దరఖాస్తులు ఇవ్వండి మీరు తీసుకున్న రుణాలు రెన్యువల్ చేస్తామని చెప్పి రోజుల తరబడి రైతులను బ్యాంకు చుట్టూ తిప్పించుకుంటున్నారని ఏ ఒక్కరి రుణం రెన్యువల్ చేయకుండా సతాయిస్తున్నారని రైతులు తమ ఆవేదనను మీడియా ముందు వ్యక్తం చేశారు. ఇతరత్రా బ్యాంకులలో రెండు మూడు రోజులలో రుణము ఇస్తున్నారని, కనీసం మీ బ్యాంకులో పది రోజులు 20 రోజులు గడుస్తున్నా రుణమిచ్చే నాథుడే లేదని రైతులు అన్నారు. నెలల తరబడి తిరిగిన రుణం పొందే అవకాశమే లేకుండా పోయిందనీ తమ ఆవిదనును వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి రుణ మాఫీ అయినా రైతులకు రెన్యువల్ చేసి వెంటనే రుణం వారి ఖాతాల్లోకి జమ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్టేట్ బ్యాంక్ మేనేజర్ స్పందించి ఆయా గ్రామాల ప్రజలకు న్యాయం చేస్తారని ఆశిద్దాం.

# చెరువులు, కుంటలు ఆక్రమించి, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న అనురాగ్ విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ చెరువులు, కుంటలు కబ్జా చేసి నిబంధనలకు విరుద్ధంగా బపర్ జోన్, ఎఫ్.టీ ఎల్. లో భవనాలు నిర్మాణాలు చేసి విద్యా సంస్థలను నిర్వహిస్తూ ప్రభుత్వ స్థలాలలను కబ్జాచేసి ప్రైవేట్ యూనివర్సిటీ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న అనురాగ్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బఫర్ జోన్,ఎఫ్.టీ.ఎల్ లో నిర్మాణాలు చేసి, చెరువులు, కుంటలు ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మించి,విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అనురాగ్ విద్యాసంస్థల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్ కేసర్ మండలం, వెంకటపూర్ గ్రామంలో ఉన్న అనురాగ్ యూనివర్సిటీ ముందు ధర్నా నిర్వహించగా పోలీసులు అడ్డుకొని పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.




# ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థత



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా 73 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి విద్యార్థులకు శనగపప్పు క్యాబేజీ కూర పెట్టినట్లు ప్రిన్సిపాల్ కే చంద్ర శారద తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు నలుగురు విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానిక ఏఎన్ఎంకు విషయం తెలపగా ఉదయం 9 గంటలకు మరొక 20 మంది విద్యార్థులు గురయ్యారు. 11 గంటలకు మరో 20 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. 12 గంటలకు మరో 16 మంది విద్యార్థులు నిరసించడంతో మీరందరిని అంబులెన్స్ లో ఆరోగ్య శాఖ సిబ్బంది ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సాయంత్రానికి 73 మందికి చేరుకుంది. విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ హటావోటిన ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులకు ధైర్యం చెప్పి వైద్యులకు మరిగైన వైద్య అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదే గురుకుల పాఠశాలలో గత 15 రోజుల క్రితం మీడియా ప్రతినిధులు సందర్శించి అక్కడి పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ కు విషయం తెలిపారు. కానీ వారు దానిని తేలిగ్గా తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ముందుగానే ఊహించి మీడియా ప్రతినిధులు ఆరోజు పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. కానీ తర్వాత రోజు ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా పాఠశాలలో వాతావరణము అంతా పరిశుభ్రంగా ఉందని పౌష్టికాహారం విద్యార్థులు అందిస్తున్నామని మీడియా ప్రతినిధులు చేసిన ఆరోపణలు అవాస్తవాన్ని వీడియో ద్వారా తెలియజేశారు. నిజానికి వారు చెప్పింది జరిగి ఉంటే ఈరోజు 60 మంది విద్యార్థులకు ఫుడ్ పాయినింగ్ అయ్యేది కాదు కదా???. పాఠశాల ప్రిన్సిపాల్ కు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి జీతాలు రావాలి తప్ప విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎటువంటి శ్రద్ధ లేదని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని విద్యార్థి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతో వేడుకుంటున్నారు. శాసనసభ్యులు వెంటా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మూది నారాయణస్వామి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి), తదితరులున్నారు. ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు జి శైలజ ఆధ్వర్యంలో వైద్య బృందం విద్యార్థులకు వైద్యసేవలందిస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య నిలకడగా ఉన్నట్లు ఆమె తెలిపారు.

# ఆదివాసీ సంఘాల ఆధ్వర్యం లో మందమర్రి ఏజెన్సీ బంద్



అక్షర విజేత మందమర్రి ఈ రోజు అనగా తేది 27న ఏజెన్సీ లోని గిరిజనుల సమస్యల పరిష్కరణ , ఐటీడీఏ.

లోని బ్యాక్లాగ్ పోస్టుల భర్తీపై ఐక్య సంఘాల బంద్ పిలుపు మేరకు అన్ని ఆదివాసీ సంఘాలు కలిసి ఈరోజు మందమర్రి ఏజెన్సీ ప్రాంతం లో బంద్ ని విజవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆదివాసీ నాయకపోడ్ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్ , మెషినేని అరుణ్ కుమార్ , పాలమాకుల భీమ్సెన్ , పెద్ది అక్షయ్ , పెద్ది వివేక్ , రాజేష్ , చందన్ , మెషినేని నాగేష్ , మంచాల లలిత , ముజాహిద్, తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్సీ కవిత విడుదలపై మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా హర్షం.!!



అక్షర విజేత, శివంపేట. ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై విడుదల కావడంతో శివంపేట మండలంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఆమె విడుదలపై సోంపేట మండల తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కడిగిన ముత్యంలా బయటకు వచ్చిందని కవితకు బెల్ రావడంపై ప్రతిపక్షాలకు చెంప పెట్టని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పీఎం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ



అక్షర విజేత పిట్లం. తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆకస్మికంగా పిట్లం తహసిల్దార్ కార్యాలయాన్ని బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ తనిఖీ చేశారు. అంతకుముందు ధర్మారం టోల్ ప్లాజా వద్ద పెట్రోల్ బంకులు తనిఖీ చేశారు. సందర్భంగా రెవెన్యూ హాజరు పట్టికను మండల రికార్డులు పరిశీలించారు. రికార్డు ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని హాజరు రిజిస్టర్ కరెక్ట్ గా ఉండాలని పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ బైకాట్ చేసిన కౌన్సిలర్లు



అక్షర విజేత సిద్దిపేట పట్టణ ప్రగతి నిధులను పక్క దారి పట్టిస్తున్నారని మరియు మున్సిపల్ జనరల్ నిధులను మున్సిపల్ ఉద్యోగుల జీతాలకు కేటాయించాలి కానీ అసెంబ్లీ ఎలక్షన్లో కుల సంఘాలకు మితిమీరిన హామీలు ఇచ్చి ఓట్లేపిచ్చుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే నిధులను కేటాయించకుండా మంగళవారం రోజు హామీలను నెరవేర్చడానికి మున్సిపల్ నిధులను ఇష్టానుసారంగా వాడుతున్నారని కనీసం ప్రతిపక్ష నేతలతో చర్చించకుండా అహంకార పూరిత వైఖరి చూపిస్తున్నారని మండిపడ్డారు, వార్డులలో ఎన్నో సమస్యలు సిసి రోడ్లు లేక, అండర్ డ్రైనేజ్ సమస్యలతో, ఫక్ మిషిన్లు లేక, కొత్తగా నిర్మిస్తున్న ఇండ్లకు నల్ల పైపు కలెక్షన్లు లేక ప్రజలు ఎన్నో సమస్యలు పడుతుంటే ప్రజా సమస్యను పక్కన పెట్టి నిధులను పక్కదారి పట్టిస్తున్నారు,

కాంగ్రెస్ బిజెపి ఎంఐఎం కౌన్సిలర్లను సంప్రదించకుండా ఎజెండాను చేసి వారికి వారే ఆమోదం తెలుపుకోవడం సిగ్గుచేటుని బిజెపి కౌన్సిలర్ కొత్తపల్లి రాధవేణుగోపాల్ తెలపడం జరిగినది మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు సాకి బాల్ లక్ష్మీ ఆనంద్ , రియాజ్ , ఆలకుంట కవిత , పయ్యావుల పూర్ణిమ ఎల్లం యాదవ్. ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి , ఎంఐఎం కౌన్సిలర్ మహ్మద్ అబ్దుల్ నసీర్ పాల్గొనడం జరిగినది..

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com